# National Level Women Hackathon "Tech Shakti"

## 10th & 11th October, 2025

సాక్షి

# సృజనాత్మకతను వెలికితేసేందుకు 'టెక్ శక్తి-2025'

**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 'టెక్‌శక్తి-2025' పేరిట రెండ్రోజుల జాతీయస్థాయి మహిళా హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాధవిలత, టీజీఐసీ సీఈఓ మోరాజ్ ఫహీమ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులు దేశాభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను ఎంపిక చేసుకోవాలని, వాస్తవ జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగోనే దిశగా ఆవిష్కరణలు, ఆలోచనలు ఉండాలని కోరారు.

◆ హ్యాకథాన్‌లో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినుల బృందాలు తమ ప్రాజెక్టులను ప్రదర్శించగా.. ఉత్తమ ప్రాజెక్టులకు నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

**టీజీఐసీతో ఒప్పందం...**

మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ శనివారం తెలంగాణ ఇన్నొవేషన్ సెల్ (టీజీఐసీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, సీఈఓ మోరాజ్ ఫహీమ్‌లు ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. టీఐఈ సీనియర్ డైరెక్టర్ శాంతల వెయిగాన్, టీజీఐసీ కమ్యూనికేషన్స్ లీడ్ సహిల్ సుమన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఎంఓయూ పత్రాలతో ప్రిన్సిపాల్ మాధవిలత తదితరులు**

12/10/2025 | Medchal | Page : 9
Source : https://epaper.sakshi.com/

# National Level Women Hackathon "Tech Shakti"

## 10th & 11th October, 2025

**నమస్తే తెలంగాణ**

# హ్యాకథాన్‌లు ఆవిష్కరణలకు దోహదం




హ్యాకథాన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ మాధవీలత, టీజీఐసీ ప్రతినిధులు

మేడ్చల్, అక్టోబర్ 11 : హ్యాకథాన్‌లు ఆవిష్కరణలకు దోహదం చేస్తాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అన్నారు. టెక్‌శక్తి-2025 పేరుతో రెండు రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న హ్యాకథాన్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హ్యాకథాన్‌ల ద్వారా ఎన్నో సామాజిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన హ్యాకథాన్‌లు ప్రజలకు ఉపయోగకరంగా మారాయన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 100 విద్యార్థి బృందాలు హ్యాకథాన్‌లో పాల్గొని, సమస్యలకు పరిష్కారం కనుగొన్నాయని అన్నారు. ఉత్తమ పరిష్కారాలను ఇచ్చిన విద్యార్థులకు నగదు బహుమతి, సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసీ)తో కళాశాల ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో టీజీఐసీ సీఈవో మెరాజ్ ఫహీమ్, వెయిగాస్ సీనియర్ డైరెక్టర్ శాంతల, టీజీఐసీ కమ్యూనికేషన్స్ లీడ్ సహిల్ సుమన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

12/10/2025 | Hyderabad District | Page : 3
Source : https://epaper.ntnews.com/

# మల్లారెడ్డి మహిళా కళాశాలలో టెక్‌శక్తి జాతీయ సదస్సు



కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవీలత, టీజీఐసి సీఈఓ మెరాజ్‌షాహీం

మేడ్చల్, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతిక ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే మార్గాలను అనుసరించాలని, మల్లారెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ మాధవీలత సూచించారు. మల్లారెడ్డి మహిళా కళాశాలలో 'టెక్‌శక్తి 2025' పేరుతో జాతీయస్థాయి మహిళా హ్యాకథాన్ కార్యక్రమాన్ని శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి 100 బృందాలు పాల్గొని వారి సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు, నగదు అందించారు. అనంతరం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ యాజమాన్యంతో ఎంఓయూ కుదుర్చుకున్నారు. టీజీఐసి సీఈఓ మెరాజ్ షాహీం ఉన్నారు.